# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 61 | గురువారం, 28 జనవరి 2026 | పేజీలు : 5




- మేడారం జాతరలో తొలి ఘట్టం ఆవిష్కృతం
- గద్దెలపైకి చేరుకున్న సారలమ్మ
- కన్నెపల్లి నుంచి మేడారానికి శోభాయాత్ర
- అడుగడుగునా నీరా'జనం'

లక్షలాది భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఘడియలు రానే వచ్చాయి. తెలంగాణ కుంభమేళా.. మేడారం మహా జాతరలో తొలి ఘట్టం అవిష్కృతమైంది. కన్నెపల్లి నుంచి సారలమ్మ. గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడి ద్దరాజు, ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామం నుంచి తీసుకొచ్చిన గోవిందరాజు ప్రతిరూ పాలను బుధవారం అర్ధరాత్రి గద్దెలపై ప్రతిష్టించారు. కన్నెపల్లి ఆలయంలో సారలమ్మకు ప్రధాన పూజారితో పాటు వడ్డెరలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆదివాసుల సాంప్రదాయం ప్రకారం పూజలు చేశారు. సాయంత్రం వెదురుబుట్ల, అమ్మవారి ప్రతిరూపమైన పసుపు, కుంకుమ భరణి తీసుకుని బయలుదేరారు. అదివాసి పూజారులు, భక్తులు వెంటరాగా భారీ బందోబస్తు మధ్య మేడారం గద్దెలకు తీసుకువచ్చారు.



# బిడ్డొచ్చింది..

## కదిలి వచ్చిన కన్నెపల్లి కల్పవల్లి













# బిడ్డొచ్చింది..!

## కదిలి వచ్చిన కన్నెపల్లి కల్పవల్లి

- మేడారంలో తొలి ఘట్టం ఆవిష్కృతం
- గద్దెలపైకి చేరుకున్న సారలమ్మ
- కన్నెపల్లి నుంచి 6 గంటల పాటు శోభాయాత్ర
- అడుగడుగునా నీరా'జనం'

**మన చౌరాస్తా, మేడారం ప్రత్యేక ప్రతినిధి :** లక్షలాది భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఘడియలు రానే వచ్చాయి. తెలంగాణ కుంభమేళా.. మేడారం మహా జాతరలో తొలి ఘట్టం అవిష్కృతమైంది. కన్నెపల్లి నుంచి సారలమ్మ. గంగారం మండలం పూనుగొండ్ల నుంచి పగిడి ద్దరాజు, ఏటూరునాగారం మండలం కొండాయి గ్రామం నుంచి తీసుకొచ్చిన గోవిందరాజు ప్రతిరూ పాలను బుధవారం అర్ధరాత్రి గద్దెలపై ప్రతిష్టించారు. కన్నెపల్లి ఆలయంలో సారలమ్మకు ప్రధాన పూజారితో పాటు వడ్డెరలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆదివాసుల సాంప్రదాయం ప్రకారం పూజలు చేశారు. సాయంత్రం వెదురుబుట్ట, అమ్మవారి ప్రతిరూపమైన పసుపు, కుంకుమ భరణి తీసుకుని బయలుదేరారు. అదివాసి పూజారులు, భక్తులు వెంటరాగా భారీ పోలీసు బందోబస్తు మధ్య మేడారం గద్దెలకు తీసుకువచ్చారు. కన్నేపల్లి గ్రామంలోని ఆడపడుచులు హారతులు పట్టి సాగదోలాగా.. కన్నెపల్లి నుంచి జంపన్నవాగు మీదుగా మూడు కిలోమీటర్ల మేర సాగిన శోభాయాత్రలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులు పూనకాలు, తన్మయత్వంతో సారలమ్మకు స్వాగతం పలికారు. సంతానం కలుగాలని కోరుకునే మహిళలు తడిబట్టలతో తల్లి ముందు సాగిలబడ్డారు. వారిని దాటుకుంటూ పూజారి తల్లిని తీసికుని ముందుకు సాగారు. మార్గ మధ్యలో జంపన్న వాగు వద్ద ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం తల్లిని వాగు దాటించారు. దారిపొడుగున వడ్డెరల కొమ్ము బూర ఊడుల్లు, డోలు చప్పుల్లు, కోయ నృత్యాలతో మారుమోగింది. సారలమ్మ ప్రతిరూపాన్ని గద్దెపై కి ప్రతిష్ఠంపజేయడంతో మహా జాతర ప్రారంభమైంది.



















# ముల్కనూర్‌లో సమ్మక్క జాతర

- 44 ఏళ్ల చరిత్ర.. మూడు లక్షల భక్తుల విశ్వాసం
- నేటి నుంచి 31 వరకు అంగరంగ వైభవంగా జాతర

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :**

ఆదివాసీ, గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన సమ్మక్క-సారలమ్మ జాతర మరోసారి భక్తుల హృదయాలను పులకింపజేయడానికి సిద్ధమైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో రెండేళ్లకో సారి నిర్వహించే ఈ జాతర నేటి నుంచి ఈ నెల 31 వరకు అంగరంగ వైభవంగా జరగనుంది. 44 ఏళ్ల చరిత్ర గల ఈ జాతరకు మూడు లక్షల మందికి పైగా భక్తులు తరలివస్తారని నిర్వాహకులు అంచనా వేస్తున్నారు.

ఈ జాతర కేవలం ఒక పండుగ మాత్రమే కాదు.. ఆదివాసీ జీవన విధానం, ప్రకృతి ఆరాధన, కుటుంబ ఐక్యతకు ప్రతిరూపం. అందుకే భక్తులు ఈ జాతరను ప్రేమగా 'ముల్కనూర్ మినీ మేడారం'గా పిలుచుకుంటారు.

## భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి

లక్షలాది మంది భక్తులు తరలివచ్చే నేపథ్యంలో జాతర కమిటీ, గ్రామ పంచాయతీ, పోలీస్ శాఖలు సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేపట్టాయి. జాతర స్థలాన్ని పూర్తిగా చదును చేయడంతో పాటు త్రాగునీటి సరఫరా, ప్రత్యేక స్నాన ఘట్టాలు, మహిళలు-పిల్లల కోసం క్యూలైన్లు, భారీ దర్శన గేట్లు ఏర్పాటు చేశారు. వాహనాల రద్దీకి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలను కేటాయించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాటు చేయగా, అత్యవసర పరిస్థితుల కోసం వైద్య శిబిరాలను కూడా సిద్ధం చేశారు. చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా వరంగల్, కరీంనగర్, సిద్దిపేట, హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకుంటారని నిర్వాహకులు తెలిపారు.

## 44 ఏళ్ల క్రితం మొదలైన ఆధ్యాత్మిక ప్రయాణం

1982లో ముల్కనూర్ గ్రామానికి చెందిన అలిగిరెడ్డి రాజిరెడ్డి, కోయ పూజారి హనుమంతయ్య, శివసత్తుల ఆధ్వర్యంలో గ్రామ శివారులో సమ్మక్క-సారలమ్మ వనదేవతల గద్దెలను ఏర్పాటు చేసి జాతరను ప్రారంభించారు. అప్పటి నుంచి రెండేళ్లకోసారి నిరాటంకంగా కొనసాగుతున్న ఈ జాతర నేడు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. తరం తరాలకు ఈ సంప్రదాయం కొనసాగుతూ రావడం విశేషం. భక్తులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించడమే కాకుండా, వనభోజనాలతో కుటుంబ సమేతంగా ఈ జాతరను పండుగలా జరుపుకుంటారు.

## పటిష్ట పోలీస్ బందోబస్తు

వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆదేశాల మేరకు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి సూచనలతో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్, ముల్కనూర్ ఎస్సై రాజు, వంగర ఎస్సై దివ్య ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గద్దెల పునరుద్ధరణ, తాత్కాలిక మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రత, క్యూలైన్లు, పార్కింగ్, విద్యుత్ సరఫరా వంటి ఏర్పాట్లు పూర్తయ్యాయని గ్రామ సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి తెలిపారు. జాతర నిర్వహణ కమిటీ చైర్మన్ జక్కుల ఐలయ్య మాట్లాడుతూ, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు.



### సారలమ్మ రాకతో జాతర షురూ

**బుధవారం సాయంత్రం గొల్లవాడలోని సారలమ్మ గుడి నుంచి కోయ పూజారులు, శివసత్తుల ఆధ్వర్యంలో వరాహం బలి అనంతరం డప్పుల మ్రోగింపులతో సారలమ్మను వనదేవతల గద్దెల వద్దకు తీసుకువస్తారు. ఈ ఘట్టంతో జాతర అధికారికంగా ప్రారంభమవుతుంది. మరుసటి రోజు ఉదయం వనదేవతల ప్రతిరూపాలైన వెదురు చెట్లను తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్ఠిస్తారు. ఈ ప్రక్రియ ఆదివాసీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుంది.**

### నేడు సమ్మక్క తల్లి రాక

**గురువారం సాయంత్రం చిలుకల గుట్ట నుంచి కుంకుమ భరణి రూపంలో సమ్మక్క తల్లిని గద్దెల వద్దకు తీసుకువస్తారు. ఈ సమయంలో జాతర ప్రాంగణమంతా భక్తుల జయజయధ్వానాలతో మారుమోగుతుంది. ఎదురు కోళ్లు, జంతుబలుల మహా ఘట్టం అనంతరం భక్తులు ఎత్తు బంగారం సమర్పించి తమ మొక్కులు తీర్చుకుంటారు. తెల్లవారుజామున కుటుంబ సభ్యులతో కలిసి వనభోజనాలకు వెళ్లడం ఆనవాయితీగా కొనసాగుతోంది.**



### భక్తిశ్రద్ధలతో మునిగిన ముల్కనూర్

**మొత్తంగా, 44 ఏళ్ల చరిత్రను తన ఒడిలో దాచుకున్న ముల్కనూర్ సమ్మక్క–సారలమ్మ జాతర మరోసారి భక్తుల విశ్వాసానికి ప్రతీకగా నిలవనుంది. లక్షలాది మంది భక్తుల రాకతో ముల్కనూర్ గ్రామం భక్తి శోభతో, ఆధ్యాత్మిక వెలుగులతో నిండిపోనుంది.**





# ఎన్నికలకు సహకరించాలి

- కోడ్‌ను పక్కాగా అమలు చేయాలి
- అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్



**జనగామ, మన చౌరాస్తా :** మున్సిపల్ ఎన్నికలు సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు సహకరించాలని జిల్లా అదనపు కలెక్ట ర్ పింకేష్ కుమార్ కోరారు. ఎన్నికల నిర్వహణకు నామినేషన్లు స్వీకరణ ప్రారంభమైనందున రాజకీయ పార్టీల అభ్య ర్థులు నామినేషన్లు సమర్పణలో తీసుకోవల్సిన జాగ్రత్తలు, జతపర్చాల్సిన ధృవీకరణ పత్రాలపై పలు రాజకీయ ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్ మీని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను కచ్చితంగా పా టించాలని సూచించారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు ఖచ్చితమైన ధృవపత్రాలతో నా మినేషన్ కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఏమైనా వివరాలు తెలుసుకోవాలనుకుంటే సంబంధిత రిటర్నింగ్ అధికారులను సంప్రదించి తమ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని రాజకీయ ప్రతినిధులకు తెలిపారు. అలాగే పోలింగ్ సందర్భంలో మహిళలు, పురుషులకు వేరు వేరు క్యూ లైన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసే అభ్యర్థులు ఓటరు జాబితాలో ముందస్తుగా తమ పేర్లను పరిశీలించుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో ఎన్నికల పర్య వేక్షకులు శ్రీధర్, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో హెల్ప్ డెస్క్ ఏర్పాటు

మున్సిపల్ ఎన్నికలు నిర్వహణ నేపథ్యంలో ప్రజలు ఎన్నికల సంబం ధించిన సమస్య, సందేహాలను నివృతి, అలాగే నిబంధనలు ఉల్లంఘ నలపై ఫిర్యాదులను హెల్ప్ డెస్క్ కు ఫోన్ చేయవచ్చని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ లో సెల్ 9390830087 నెంబర్ తో హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశామన్నారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు పూర్తి వివరాలకై కచ్చితమైన సమాచారం కోసం ఈ నంబర్‌ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు.



# తొర్రూర్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రచారం

**తొర్రూరు, మన చౌరాస్తా :** తొర్రూరు ము న్సిపాలిటీలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి 6వ వార్డులో కొబ్బరికాయ కొట్టి కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో ఉత్సాహాన్ని నింపింది. ప్రచార తొలి రోజున 6వ వార్డులో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పెద్దగాని కళావతి సోమన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంటింటా తిరుగుతూ, వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ద్దగాని సోమన్న, వారి సతీమణి కళావతి గతంలో తొర్రూరు గ్రామానికి సర్పంచ్‌లుగా సేవలందించారని గుర్తు చేశారు. ప్రజా సమస్యలపై అవగాహన, సేవాభావంతో పనిచేసిన వారికి మరో సారి అవకాశం కల్పిస్తే మరింత అంకితభావంతో సేవ చేస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే వెంట పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# మినరల్ వాటర్ ప్లాంట్ పునఃప్రారంభోత్సవం


**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్లనర్సింగాపూర్ గ్రామంలో కావేరి భాస్కర్ రావు చారి టబుల్ ఫౌండేషన్ దాతల సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్‌ను బుధవారం ఘనంగా పునఃప్రారంభించారు. గ్రామ ప్రజలు తాగునీటి సమస్యతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన కావేరీ సీడ్స్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రావు గారు, స్వయంగా ముందుకొ చ్చి రూ.5,50,000/ రూపాయలను తన సొంత ఖర్చులతో వెచ్చించి మినరల్ వాటర్ ప్లాంట్ పునర్నిర్మాణ పనులు చేపట్టారు. అనంతరం తన చేతుల మీదుగా వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి గ్రామ ప్రజలకు అంకితం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్ గారు, ఉప సర్పంచ్ బొడిగే శ్రీనివాస్ గారు, వార్డు సభ్యులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు గారు మాట్లాడుతూ, రాబోయే ఐదు సంవత్సరాలలో గట్లనర్సింగాపూర్ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం నిరంతరం అందిస్తానని తెలిపారు. ఆయన మాటలకు స్పందించిన గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.





# వైభవంగా సీతారాముల కళ్యాణం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగాపూర్ గ్రామంలో ఉన్న శ్రీ కోదండరామ ఆలయ పదవ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారం భమయ్యాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణం భక్తుల కన్నుల పండుగగా నిలిచింది. ఆలయాన్ని పూలతో, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించగా, ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య సం ప్రదాయబద్ధంగా నిర్వహించిన సీతారాముల కళ్యాణాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో తిలకించారు. ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగనున్న పదవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అభిషేకా లు, హోమాలు, భజనలు, హరికథలు, సంగీత-నాట్య కార్యక్రమాలతో పాటు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కావేరి సీడ్స్ అధినేత గుండవరపు వనజ భాస్కరరావు దంపతులు తెలిపారు. కార్యక్రమానికి గట్ల నర్సింగాపూర్ గ్రామ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్, భీమదేవరపల్లి గ్రామ సర్పంచ్ మాచర్ల కుమారస్వామి దంపతులు, కొత్తపల్లి గ్రామ సర్పంచ్ సిక ప్రదీప్ దంపతులు, బొల్లోన్ పల్లి గ్రామ సర్పంచ్ బుల్లి మానస ప్రశాంత్ దంపతులు తదితర ప్రజాప్రతినిధు లు, ప్రముఖులు, గ్రామ పెద్దలు హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ పరిసర ప్రాంతాల్లో భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయగా, ని ర్వాహకులు క్రమబద్ధమైన ఏర్పాట్లు చేపట్టారు. ఈ వేడుకలతో గట్ల నర్సింగాపూర్ గ్రామం మొత్తం భక్తిశ్రద్ధలతో, ఉత్సవ వాతావరణంతో కళకళలాడుతోంది.



# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం చీటకొడూరు గ్రామానికి చెందిన సాధం మదన్ మోహన్ యాదవ్ బుధవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆయనకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ సిద్ధాంతాలు, కేసీఆర్, కేటీఆర్ నాయక త్వానికి ఆకర్శితుడినై ఆ పార్టీలో చేరినట్లు మదన్ మోహన్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో జనగామ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గాడిపల్లి ప్రేమలత రెడ్డి, చీటాకోడూర్ అధ్యక్షులు ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి , మాజీ సర్పంచ్ ఎల్లబోయిన కొమురయ్య యాదవ్, మాజీ ఉప సర్పంచ్ చిన్ని పెల్లి శ్రీలత, సర్పంచ్ కూకట్ల యాదగిరి యాదవ్, ఉప సర్పంచ్ మారగోని చంద్రకళగౌడ్, వంగపల్లి కుమార్, ఆరేళ్ల నరేష్ యాదవ్, మారగొని నవీన్ గౌడ్, పేర బోయిన కార్తీక్ యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా జనగామ పట్టణం 4వ వార్డు నుంచి బీజేపీ పార్టీకి చెందిన ఉలిగిల్ల చంద్రయ్య, ఆయన సతీమణి స్వరూప, వారి బృందంతో పాటు పెద్ద సంఖ్యలో మహిళలు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆ ర్ఎస్ పార్టీలో చేరారు.



Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**